RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -236 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 27 జూన్ 2025

## ఎస్సీఓ ఉమ్మడి ప్రకటనపై సంతకానికి
# రాజ్‌నాథ్ నిరాకరణ

- చైనాలో ఎస్సీఓ రక్షణ మంత్రుల భేటీలో కీలక పరిణామం
- కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని విధానంగా వాడుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ విమర్శ
- పహల్గామ్ దాడిని ప్రస్తావించిన రక్షణ మంత్రి, పాక్‌కు పరోక్ష చురకలు
- తీవ్ర భిన్నాభిప్రాయాలతో అసలు ఉమ్మడి ప్రకటన జారీనే చేయని ఎస్ సీఓ
- చైనా రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ ద్వైపాక్షిక చర్చలు, సైనిక హాట్‌లైన్‌పై ప్రస్తావన



న్యూఢిల్లీ,**జూన్ 26ఆంధ్ర ప్రగతి**
అంతర్జాతీయ వేదికపై ఉగ్రవాదం విషయంలో తన దృఢ వైఖరిని, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ మరోసారి నిష్కర్షగా చాటుకుంది. చైనాలోని కింగ్‌డావో నగరంలో గురువారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) రక్షణ మంత్రుల సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై రూపొందించిన ఉమ్మడి ప్రకటనలోని కొన్ని ప్రతిపాదనలు భారత ప్రయోజనాలకు, వైఖరికి విరుద్ధంగా ఉండటంతో, దానిపై సంతకం చేయడానికి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారుమిగతాది 2లో...

# డ్రగ్స్‌పై కఠినచర్యలు

### గుంటూరు మారథాన్‌లో సిఎం చంద్రబాబు నాయుడు



మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఏరిపారేస్తాం
ఏపి బ్రాండ్‌ను గత పాలకులు తుంగలో తొక్కారు
అడ్డొచ్చిన వారిని తొక్కేస్తూ ముందుకు వెళతాం




గుంటూరు,**జూన్ 26ఆంధ్ర ప్రగతి**
రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు.మిగతాది 2లో...



## ఉద్యోగులు, పెన్షనర్లకు
# తెలంగాణ సర్కార్ తీపికబురు 2లో

- పాత, కొత్త మెడికల్ బిల్లులకు మోక్షం..
- రూ.180 కోట్లు విడుదల
- నిధుల విడుదలకు ఆమోదం తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సుమారు 26,519 మందికి ప్రయోజనం చేకూరనుందని వెల్లడి
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల హర్షం

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో
# వేగంగా అభివృద్ధి

### రాజమండ్రిలో 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసిన షెకావత్, పవన్ కల్యాణ్

రూ.375 కోట్లతో రాష్ట్రంలో చేపట్టనున్న పర్యాటక ప్రాజెక్టులు
ప్రాజెక్టుల ఫోటో గ్యాలరీని తిలకించిన షెకావత్, పవన్
గోదావరి రివర్ ఫ్రంట్ నుంచి ప్రాజెక్టు ప్రాంతం పరిశీలన
హాజరైన రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు



రాజమండ్రి,**జూన్ 26ఆంధ్ర ప్రగతి**
రాజమండ్రిలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు నిర్మాణానికి గురువారం అంకురార్పణ జరిగింది. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం గోదావరి తీర ప్రాంత అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరంమిగతాది 2లో...



# ఆర్థిక క్రమశిక్షణ లోపించింది

ఏపీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపై జగన్ ధ్వజం
రాజ్యాంగ ఉల్లంఘనలంటూ ఆరోపణ
ఖనిజ సంపద తాకట్టు, సంఘటిత నిధి ప్రైవేటుపరం అంటూ విమర్శలు 2లో

# డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం

### : సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర హెచ్చరిక

**గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తామని ప్రమాణ స్వీకారం రోజే చెప్పానన్న రేవంత్**

**డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన**

**విద్యాసంస్థల్లో డ్రగ్స్ కనిపిస్తే యాజమాన్యాలదే బాధ్యత అని స్పష్టం**

హైదరాబాద్,**జూన్ 26ఆంధ్ర ప్రగతి** తెలంగాణ రాష్ట్రం ఐటీ, ఫార్మా రంగాల్లో దేశానికే తలమానికంగా నిలుస్తోందని, అలాంటిది గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అది మనందరి వైఫల్యమే అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మిగతాది 2లో...





# రాజ్యాంగమే సర్వోన్నతం..

- తీర్పు చెప్పేటప్పుడు జడ్జిలు స్వతంత్రంగా ఆలోచించాలి.
- ప్రజలు ఏమనుకుంటారనేది పట్టించుకోవద్దు: సీజేఐ
- జస్టిస్ బి.ఆర్. గవాయ్ కీలక వ్యాఖ్యలు
- తన వరకు రాజ్యాంగమే సర్వోన్నతం.. పార్లమెంట్ కాదన్న సీజేఐ
- చట్టసభలకు రాజ్యాంగ మౌలిక స్వరూపం మార్చే అధికారం లేదని వెల్లడి
- మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన సన్మాన సభలో సీజేఐ ప్రసంగం

2లో

# అనంత విశ్వంలో కొత్త గ్రహం

## జేమ్స్ వెబ్ టెలిస్కోప్ తో తొలి కొత్త గ్రహం ఆవిష్కరణ

టీడబ్ల్యూప 7బి గా పేరు, అత్యంత తక్కువ బరువున్న గ్రహం ఇది
యువ నక్షత్రం సీఈ యాంట్లియే చుట్టూ తిరుగుతున్న గ్రహం
ధూళి వలయంలో దాగి ఉన్న గ్రహాన్ని గుర్తించిన ఇన్ఫ్రారెడ్ కెమెరాలు
గ్రహాల ఏర్పాటుపై కొత్త విషయాలు తెలిపే కీలక ఆవిష్కరణ



2లో

# రోడ్డు ప్రమాదంలో ఏపీ పోలీసుల మృతి...

## సీఎం చంద్రబాబు తీవ్ర విచారం

- కేసు విచారణకు హైదరాబాద్ వెళుతున్న ఏపీ పోలీసులు
- కోదాడ వద్ద రోడ్డు ప్రమాదం
- ప్రమాదంలో ఆలమూరు ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ మృతి
- మరో కానిస్టేబుల్ స్వామి, డ్రైవర్ రమేష్‌లకు తీవ్ర గాయాలు
- మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రగాఢ సానుభూతి
- బాధిత కుటుంబాలను ఆదుకోవాలని అధికారులకు సీఎం ఆదేశం



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# అనంత విశ్వంలో కొత్త గ్రహం ఆవిష్కరణ

**న్యూఢిల్లీ,జూన్ 26ఆంధ్ర ప్రగతి**
అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరిస్తూ, నాసాకు చెందిన ప్రఖ్యాత జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ (జేమ్స్ వెబ్) ఒక చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. సౌర కుటుంబం వెలుపల గ్రహాలపై పరిశోధనలు ప్రారంభించిన మూడేళ్ల అనంతరం, తొలిసారిగా ఓ సరికొత్త గ్రహాన్ని స్వయంగా గుర్తించి, ఖగోళ శాస్త్రంలో తనదైన ముద్ర వేసింది.

**బుల్లి గ్రహం 'టీడబ్ల్యూఏ 7బి' ఆవిష్కరణ**
జేమ్స్ వెబ్ ద్వారా ఆవిష్కృతమైన ఈ నూతన గ్రహానికి శాస్త్రవేత్తలు 'టీడబ్ల్యూఏ 7బి' అని నామకరణం చేశారు. ఇప్పటివరకు ప్రత్యక్షంగా చిత్రీకరించిన పరాయి గ్రహాల్లో ఇదే అత్యంత తక్కువ ద్రవ్యరాశి కలిగినది కావడం గమనార్హం. దీని బరువు మన సౌర కుటుంబంలోని గురు గ్రహంతో పోలిస్తే కేవలం 0.3 రెట్లు (భూమి కన్నా సుమారు 100 రెట్లు ఎక్కువ) మాత్రమే ఉంటుందని, గతంలో కనుగొన్న ఇలాంటి గ్రహాల కన్నా ఇది పది రెట్లు తేలికైనదని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈ బుల్లి గ్రహం, భూమి నుంచి సుమారు 111 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న 'సీఈ యాంట్లియే' (టీడబ్ల్యూఏ 7) అనే అతి పిన్న వయసు నక్షత్రం చుట్టూ పరిభ్రమిస్తోంది. ఈ నక్షత్రం వయసు కేవలం 64 లక్షల సంవత్సరాలు మాత్రమే.

**ఇన్‌ఫ్రారెడ్ కెమెరాల మాయాజాలం**
'టీడబ్ల్యూఏ 7బి' గ్రహాన్ని దాని మాతృ నక్షత్రమైన సీఈ యాంట్లియే చుట్టూ ఆవరించి ఉన్న ధూళి, శిథిలాల వలయంలో (%ువవఎతీఱం ుఱంష%) జేమ్స్ వెబ్ అత్యంత చాకచక్యంగా గుర్తించింది. టెలిస్కోప్‌లో అమర్చిన శక్తివంతమైన మిడ్-ఇన్‌ఫ్రారెడ్ ఇన్‌స్ట్రుమెంట్ (ఎంఐఆర్ఐ) మరియు దాని కరోనాగ్రాఫ్ ఈ ఆవిష్కరణలో కీలక పాత్ర పోషించాయి. కరోనాగ్రాఫ్ సహాయంతో నక్షత్రం నుంచి వెలువడే ప్రకాశవంతమైన కాంతిని నిరోధించి, దాని సమీపంలో పరిభ్రమిస్తున్న మసకబారిన గ్రహాన్ని విజయవంతంగా చిత్రీకరించారు. ధూళి వలయంలోని ఖాళీ ప్రదేశంలో ఈ గ్రహం ఉనికిని కనుగొనడం విశేషం.

**గ్రహాల ఏర్పాటుపై నూతన వెలుగులు**
ఈ ఆవిష్కరణ గ్రహాల ఏర్పాటు, పరిణామ క్రమంపై ఇప్పటికే ఉన్న సిద్ధాంతాలకు మరిన్ని కీలక ఆధారాలను అందిస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ముఖ్యంగా, యువ నక్షత్రాల చుట్టూ గ్రహాలు ఎలా ఏర్పడతాయో అర్థం చేసుకోవడానికి 'టీడబ్ల్యూఏ 7బి' ఒక ముఖ్యమైన కేస్ స్టడీగా ఉపయోగపడుతుంది. అత్యంత తక్కువ ద్రవ్యరాశి కలిగిన గ్రహాలను కూడా గుర్తించగల జేమ్స్ వెబ్ అమోఘమైన సామర్థ్యం, భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన ఆవిష్కరణలకు బాటలు వేస్తుందని పరిశోధకులు ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిశోధన ద్వారా గ్రహాలు, వాటి చుట్టూ ఉండే ధూళి వలయాల మధ్య ఉండే సంక్లిష్టమైన సంబంధాన్ని మరింత లోతుగా అధ్యయనం చేసేందుకు వీలు కలుగుతుంది.

# తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు

**అమరావతి,జూన్ 26ఆంధ్ర ప్రగతి**
గురువారం నాడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

**భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదే**
సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ-2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు.

**45 శాతం వరకు రాయితీలకు ప్రతిపాదనలు**
స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు



సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడులను విభజించారు. రూ.500 కన్నా ఎక్కువ పెట్టుబడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. అలాగే ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు.

**లేపాక్షిలో టెక్నాలజీ స్పేస్ సిటీ**
రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తారు. ఆర్ అండ్ డి, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లు-సేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కానున్నాయి.

**తిరుపతిలో మాన్యుఫాక్చరింగ్ స్పేస్ సిటీ**
తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయించారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ, శాటిలైట్-పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్-కాంపొనెంట్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్-ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట - చెన్నయ్‌కు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్ సిటీ నుంచి %-% శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

**గ్లోబల్ స్పేస్ ఎకానమీలో 2 శాతం వాటా**
గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈరంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా స్పేస్ పాలసీ-2023... 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తోంది. ఇండియా స్పేస్ విజన్-2047 కింద... శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్ 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్-స్పేస్ స్టేషన్, నెక్ట్స్ జెనరేషన్ లాంచ్ వెహికల్ (%చీ+ూఎ%), శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణం వంటివి లక్ష్యాలు. 2040 కల్లా చంద్రుడిపై మనిషి అడుగుపెట్టాలనేది ఆశయం. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'ను రూపొందిస్తోంది.

## ఎస్సీఓ ఉమ్మడి ప్రకటనపై సంతకానికి
# రాజ్‌నాథ్ నిరాకరణ

(మొదటి పేజి తరువాయి)
ఆ ప్రతిపాదనల పత్రాలను పరిశీలిస్తూ పెన్ను పక్కనపెట్టేశారు. ఈ నిర్ణయం, ఉగ్రవాదంపై, ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ ఎంతటి కఠిన వైఖరిని అవలంబిస్తుందో ప్రపంచానికి స్పష్టం చేసింది.సమావేశానంతరం విడుదల చేయాలని భావించిన ఉమ్మడి ప్రకటన ముసాయిదాలో, ఇటీవలే జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో, పాకిస్థాన్ పదేపదే ఆరోపిస్తున్న బలూచిస్థాన్‌లోని మిలిటెంట్ కార్యకలాపాల గురించి పరోక్షంగా ప్రస్తావించే ప్రయత్నాలు జరిగాయని, దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించిందని సమాచారం. ఉగ్రవాద అంశంపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, చివరికి ఎస్ సీఓ ఎలాంటి ఉమ్మడి ప్రకటనను జారీ చేయకుండానే సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో చైనా, రష్యా, పాకిస్థాన్‌తో పాటు ఎస్సీఓలోని పది సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు.సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వ విధానంలో భాగంగా మార్చుకుని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణనిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ, ఇది పాకిస్థాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ దుశ్చర్యేనని ఆయన స్పష్టం చేశారు. "ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న శక్తులను ఎస్ సీఓ సమష్టిగా నిలదీయాలి. శాంతి, శ్రేయస్సు అనేవి ఉగ్రవాదంతో కలిసి మనుగడ సాగించలేవు" అని ఆయన ఉద్ఘాటించారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎవరు, ఏ ఉద్దేశంతో చేసినా అవి నేరపూరితమైనవేనని, వాటిని సమర్థించరాదని ఆయన పిలుపునిచ్చారు.ఈ చైనా పర్యటనలో భాగంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సైనిక హాట్‌లైన్‌ను పునరుద్ధరించడం సహా పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. గల్వాన్ ఘర్షణల అనంతరం భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.

# ఆర్థిక క్రమశిక్షణ లోపించింది
## ఏపీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపై జగన్ ధ్వజం

**అమరావతి,జూన్ 26ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను గాలికొదిలేసి, రాజ్యాంగ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, నిధుల సమీకరణ పద్ధతులపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. 2025 జూన్ 25న ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) రెండో విడత నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీలు లేదా బాండ్లు) జారీని పూర్తి చేసిందని, 9.30 శాతం అధిక వడ్డీ (కూపన్) రేటుకు రూ. 5,526 కోట్లు సమీకరించిందని జగన్ తెలిపారు. దీంతో మొత్తం బాండ్ల విలువ రూ. 9,000 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏపీ హైకోర్టులో కేసు విచారణలో ఉందని, నోటీసులు కూడా జారీ అయ్యాయని గుర్తుచేశారు. ఈ బాండ్ల ద్వారా సమీకరించిన నిధులను ప్రభుత్వ రెవెన్యూ వ్యయాల కోసం వినియోగిస్తున్నారని స్పష్టమవుతోందని ఆయన ఆరోపించారు.
రాజ్యాంగ నిబంధనలను పూర్తిగా విస్మరించి, అపూర్వమైన రీతిలో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రైవేటు పార్టీలకు రాష్ట్ర సంఘటిత నిధిని వినియోగించుకునేందుకు అవకాశం కల్పించిందని జగన్ దుయ్యబట్టారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్వారా డైరెక్ట్ డెబిట్ ఆదేశాలు జారీ చేసి, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ప్రమేయం లేకుండానే ప్రైవేటు వ్యక్తులు రాష్ట్ర ఖజానా నుంచి నిధులు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(1) లను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు.ఎన్‌సీడీ బాండ్లకు అదనపు హామీగా, గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,91,000 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి అయిన ఖనిజ సంపదను కేవలం రూ. 9,000 కోట్ల బాండ్ల కోసం తాకట్టు పెట్టిందని జగన్ విమర్శించారు. రాష్ట్ర సంఘటిత నిధికి ఇలా ప్రైవేటు వ్యక్తులకు అనుమతి ఇవ్వడం, ఇంత భారీ మొత్తంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టడం చూస్తుంటే, ఈ బాండ్లు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే రాష్ట్ర అభివృద్ధి రుణాల (ఎస్‌డీఎల్) కంటే ఎక్కువ సురక్షితమైనవిగా భావించాలా? అని వ్యాఖ్యానించారు.అయినప్పటికీ, ఏపీఎండీసీ బాండ్లను 9.30 శాతం అధిక వడ్డీ రేటుకు జారీ చేశారని, ఇది ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధి రుణాలపై ఉన్న వడ్డీ రేటు కంటే 2.60 శాతం ఎక్కువని జగన్ తెలిపారు. ఈ అధిక వడ్డీ రేటు కారణంగా ఏపీఎండీసీపై ఏటా అదనంగా రూ. 235 కోట్ల భారం పడుతుందని, ఈ బాండ్ల కాలపరిమితి పదేళ్లుగా ఉందని తెలిసిందని అన్నారు. ఈ అదనపు భారం వల్ల లబ్ధి పొందింది ఎవరో ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు.ఈ ఎన్‌సీడీల జారీతో, టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ 13 నెలల కాలంలో సమీకరించిన బడ్జెట్, ఆఫ్-బడ్జెట్ రుణాలు, గత ప్రభుత్వం ఐదేళ్లలో తీసుకున్న రుణాల్లో 50 శాతానికి పైగా ఉన్నాయని జగన్ ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, ప్రభుత్వ రుణాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, పారదర్శకత పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో వేగంగా అభివృద్ధి

(మొదటి పేజి తరువాయి)
కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్న రూ.375 కోట్ల నిధులతో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని గజేంద్ర సింగ్ షెకావత్, పవన్ కల్యాణ్ తిలకించారు. అనంతరం, గోదావరి తీరంలోని రివర్ ఫ్రంట్ వ్యూ పాయింట్ నుంచి అఖండ గోదావరి ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులు వారికి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా పర్యాటకం గణనీయంగా వృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. వీరితో పాటు కూటమి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, గిడ్డి సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, చిర్రి బాలరాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కూడా హాజరయ్యారు.అలాగే, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డీసీసీబీ) ఛైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర జిల్లా అధికారులు, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# రాజ్యాంగమే సర్వోన్నతం..

- మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన సన్మాన సభలో సీజేఐ ప్రసంగం

పౌరుల హక్కులు, రాజ్యాంగ విలువలకు న్యాయమూర్తులు సంరక్షకులని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పేర్కొన్నారు. తీర్పు వెలువరించేటపుడు స్వతంత్రంగా ఆలోచించాలని న్యాయమూర్తులకు సూచించారు. తీర్పుపై ప్రజలు ఏమనుకుంటారనే విషయం పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు చేసే వ్యాఖ్యలు కోర్టు తీర్పులపై ప్రభావం చూపకూడదన్నారు. ఈమేరకు తన స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతిలో నిన్న జరిగిన సన్మాన సభలో సీజేఐ జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు.భారతదేశంలో రాజ్యాంగమే అత్యున్నతమని, ప్రజాస్వామ్యంలోని మూడు ప్రధాన అంగాలైన కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడే పనిచేస్తాయని జస్టిస్ బి.ఆర్. గవాయ్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌కు రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఉన్నప్పటికీ, దాని మౌలిక స్వరూపాన్ని మార్చలేదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఆయన గుర్తుచేశారు.చాలామంది పార్లమెంటే అత్యున్నతమైనదని భావిస్తారని, కానీ తన అభిప్రాయం ప్రకారం భారత రాజ్యాంగమే సర్వోన్నతమని జస్టిస్ గవాయ్ చెప్పారు. "ప్రజాస్వామ్యంలో కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలలో ఏది గొప్పదనే చర్చ ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. కానీ, ఈ మూడు వ్యవస్థలూ రాజ్యాంగం నిర్దేశించిన పరిధిలోనే పనిచేస్తాయి," అని ఆయన వివరించారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చినంత మాత్రాన ఒక న్యాయమూర్తి స్వతంత్రుడైపోరని సీజేఐ అభిప్రాయపడ్డారు. "పౌరుల హక్కులు, రాజ్యాంగ విలువలు, సూత్రాలకు తాము సంరక్షకులమనే విషయాన్ని న్యాయమూర్తులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. మాకు కేవలం అధికారమే కాదు, బాధ్యత కూడా ఉంది," అని ఆయన నొక్కి చెప్పారు.తాను ఎప్పుడూ తన తీర్పులు, పని ద్వారానే మాట్లాడతానని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులకు కట్టుబడి ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు. "బుల్డోజర్ చర్యలకు" వ్యతిరేకంగా తాను ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, నివాసం పొందే హక్కు అత్యున్నతమైనదని పేర్కొన్నారు. తాను ఆర్కిటెక్ట్ కావాలనుకున్నప్పటికీ, తన తండ్రి కోరిక మేరకు న్యాయవాది వృత్తిని ఎంచుకున్నానని జస్టిస్ గవాయ్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నందుకు తన తండ్రి అరెస్ట్ కావడంతో న్యాయవాది కాలేకపోయారని తెలిపారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ తీపికబురు

- పాత, కొత్త మెడికల్ బిల్లులకు మోక్షం..
- రూ.180 కోట్లు విడుదల

**హైదరాబాద్,జూన్ 26ఆంధ్ర ప్రగతి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఓ శుభవార్త అందించింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులకు సంబంధించిన నిధులను విడుదల చేసింది. మొత్తం రూ.180.30 కోట్ల విలువైన వైద్య బిల్లుల బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేసినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిధులను విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన బకాయిలతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న వైద్య బిల్లులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. ఈ పెండింగ్ బకాయిలను విడుదల చేయడం పట్ల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఈ చర్య ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

# డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం

(మొదటి పేజి తరువాయి)
ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే డ్రగ్స్ మాఫియాకు గట్టి హెచ్చరిక చేశానని, తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు కన్నెత్తి చూసినా వారి వెన్ను విరుస్తామని స్పష్టం చేశానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. "తెలంగాణ అంటేనే ఉద్యమాలు, పోరాటాలకు పురిటిగడ్డ. అలాంటి గడ్డ డ్రగ్స్‌కు నిలయంగా మారితే అది రాష్ట్రానికే అవమానకరం" అని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుంటున్నారని, ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని హెచ్చరించారు. శత్రుదేశాలు ఒక దేశాన్ని దెబ్బతీయడానికి ఎలాంటి మార్గాలైనా ఎంచుకోవచ్చని, కొవిడ్ లాంటి వైరస్‌లను లేదా డ్రగ్స్‌ను కూడా ప్రయోగించవచ్చని అభిప్రాయపడ్డారు. మాదకద్రవ్యాలు రవాణా చేసే వారు తెలంగాణ సరిహద్దుల్లోకి అడుగుపెట్టాలంటేనే వణికిపోయేలా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రులకు, పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.
ఒకప్పుడు యుద్ధాలు, సైనికులు అనగానే పంజాబ్ రాష్ట్రం గుర్తుకు వచ్చేదని, అలాంటి పంజాబ్ ఇప్పుడు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. యువతను సరైన మార్గంలో నడిపించి, అభివృద్ధి పథంలోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే కొత్త స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామని తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశానికి ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు రాకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.
డ్రగ్స్ నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, పౌరులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సబ్జెక్టు టీచర్లు, పీఈటీలతో పాటు 'బిహేవియర్ అబ్జర్వర్స్'ను కూడా నియమించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌ల రూపంలో కూడా గంజాయి, డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారని, ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో డ్రగ్స్ దొరికితే సంబంధిత యాజమాన్యాలదే పూర్తి బాధ్యత అన్నారు.

# డ్రగ్స్‌పై కఠినచర్యలు

(మొదటి పేజి తరువాయి)
మారితే మారండి.. మారకపోతే ఏపీలో ఉండే అర్హత లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ది పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు. ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా డేగకన్ను వేశామని చెప్పుకొచ్చారు. 26 జిల్లాల్లో నార్కొటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈగల్ సెల్స్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, స్కూళ్లలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. మద్యం ఆదాయంలో 2 శాతాన్ని గంజాయి నిర్మూలనకు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వం గంజాయి కట్టడిపై దృష్టి పెట్టలేదని సీఎం చంద్రాబాబు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే గతంలో తెదేపా కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధాన్ని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పోతామన్నారు. యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. 'రాబోయే రోజుల్లో ముఠా కక్షలకు వీల్లేదు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ తెదేపా. మతసామరస్యాన్ని కపాడుతాం. విద్వేషాలు రెచ్చగొట్టేవారిని అణిచివేస్తాం. గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం చెబుతాం. గంజాయిని నిర్మూలించడం ప్రభుత్వం బాధ్యతే కాదు... అందరు కలిసి చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలి. ప్రజల్ని మెప్పించి ఓట్లు వేయించుకోండి.. తప్పుడు పనులతో రాజకీయ లబ్ది పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశంలో మొత్తం గంజాయి సాగులో 50శాతం ఏపీ, ఒడిశా నుంచే పండించారు. నాడు ఈ కార్యకలాపాలకు విశాఖ కేంద్రంగా ఉండటం బాధ కలిగించిందని సీఎం అన్నారు. ' గంజాయికి బానిసలవ్వడం వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. గంజాయి వినియోగం వల్ల అసాంఘిక చర్యలకు పాల్పడుతూ జీవితం నాశనం చేసుకుంటున్నారు. మెడికల్ షాపుల్లోనూ మత్తుపదార్థాలు అమ్ముతున్నారు. 'ఈగల్' పేరుతో గంజాయిపై రాష్ట్ర వ్యాప్తంగా డేగ కన్ను ఉంటుంది. ఇప్పటికైనా మారకపోతే రాష్ట్రంలో ఉండేందుకు అర్హత లేదు.

# రోడ్డు ప్రమాదంలో ఏపీ పోలీసుల మృతి...
## సీఎం చంద్రబాబు తీవ్ర విచారం

**జూన్ 26ఆంధ్ర ప్రగతి**కేసు విచారణ నిమిత్తం కారులో హైదరాబాద్ వెళుతున్న ఏపీ పోలీసుల బృందం కోదాడ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురికావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఇద్దరు పోలీసులు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దురదృష్టకర సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ ఎం. అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ ఈ ప్రమాదంలో మరణించడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ స్వామి, డ్రైవర్ రమేష్‌లకు అందుతున్న వైద్య సహాయం గురించి అధికారులతో మాట్లాడినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించినట్లు చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు, అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చంద్రబాబు వివరించారు. బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 27 జూన్ 2025

# మాప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుంది.

**మీరు విభిన్న ప్రతిభావంతులు, ఎవరికీ తక్కువ కాదు.**

**రాష్ట్రంలోనే మొట్టమొదటి దివ్యాంగుల ప్రత్యేక క్యాంప్ నంద్యాలలోనే.**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దివ్యాంగులకు మేలుచేస్తా.**

**దివ్యాంగుల, వృద్ధుల ప్రత్యేక శిభిరంకు విశేష స్పందన.**

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 26:**
సమాజంలో అందరికి సమానంగా గౌరవంగా, దైర్యంగా దివ్యాంగులు ఉండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నాయని, ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని, మీరు విభిన్న ప్రతిభా వంతులు ఎవరికీ తక్కువ కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తో జిల్లాలోని దివ్యాంగులకు మేలు చేస్తానని, రాష్ట్రంలోనే మొట్టమొదటి దివ్యాంగులు, వృద్ధుల ప్రత్యేక శిభిరాలు నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించి, వారికి అవసరమైన పరికరాలు కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందని మాది మంచి ప్రభుత్వం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
గురువారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ ఆవరణలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఏ డి ఐ పి పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక దివ్యాంగుల, వృద్ధుల శిబిరంను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో, యువగళం పాదయాత్రలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు తాను కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ ప్రత్యేక దివ్యాంగుల, వృద్ధుల శిబిరాలు మంజూరు చేయించడం జరిగిందని, గత వైసీపీ ఇదేళ్ళ పాలనలో దివ్యాంగులను పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలోనే దివ్యాంగులకు మూడు వేల పెన్షన్ ఆరువేల రూపాయలు చేసి ఆధుకున్నారని అన్నారు. అర్హులు ఈ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ఈ శిబిరాలు నంద్యాల జిల్లా లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రాల్లో నిర్వహించి, అర్హులను గుర్తించి వారికి అవసరమైన పరికరాలు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి ఏ డి ఐ పి పథకం ద్వారా ఉచితంగా సహాయ పరికరాలు బ్యాటరీ ఆధారిత మోటారు ట్రై సైకిల్, చేతితో నడిపే ట్రై సైకిల్, వీల్ చైర్, హియరింగ్ ఎయిడ్స్, వాకింగ్ స్టిక్స్, కృతిమ అవయవాలు అందజేయడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహాయ, సహకారం నంద్యాల పార్లమెంట్ ప్రజలపై ఉందని వారి ప్రోత్సాహంతో జిల్లా ప్రజలకు మేలు చేస్తానని ఆమె అన్నారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ ఎ డి ఎ పాతిమా, సూపరెంటెండెంట్ సాల్మన్, నంద్యాల ఎం పి డి ఓ సుగుణ శ్రీ, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, నంద్యాల డివిజన్ వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్. జి. రవికృష్ణ, అధ్యక్షులు ఎం పి వి రమణయ్య, వికలాంగుల ఉద్యోగ సంఘం నాయకులు చంద్రశేఖర్, జపారుద్దిన్, డి ఆర్ డబ్ల్యూ ఎ అధ్యక్షులు డి పి మస్తాన్, సుబ్బారావు, తదితర దివ్యాంగ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. నంద్యాల, గోస్పాడు మండలాలతో పాటు, నంద్యాల పట్టణంలోని వందలాది మంది దివ్యాంగులు, వృద్ధులు ఈ శిబిరంలో పాల్గొని వారికి అవసరమైన పరికరాల కోసం దరఖాస్తులు అందించారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ సి సీ క్యాడేట్స్ 25 మంది విద్యార్థులు వృద్ధులు, దివ్యాంగులకు సేవలందించారు.

# భాధితుల వినతులు తీసుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 26:**
సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భాధితుల కోసం ఏకంగా రోడ్డు ప్రక్కన ఉన్న మురుగు కాల్వపై కూర్చోని వారి భాధలు విని భాధితుల నుంచి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతులు స్వీకరించారు. గురువారం సాయంత్రం నంద్యాల టెక్కె భారతమాత మందిరం రోడ్డులోని విహెచ్ పి కార్యాలయం ముందు రోడ్డు ప్రక్కన మురుగుకాల్వపై ఉన్న బండపై కూర్చోని ఆళ్లగడ్డ, పాణ్యం, శ్రీశైలం, నంద్యాల నియోజకవర్గాల నుంచి తన కోసం వచ్చిన వారి నుంచి వినతి పత్రాలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకొని కొన్ని వినతుల వారి కి సంబంధించిన అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కారం చూపారు. మరికొన్ని వినతులు సంబంధిత అధికారులకు పంపి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. కొందరు ఎంపీ లెటర్ కావాలని కోరగా పి ఎ గణేష్ ద్వారా లెటర్లు ఇచ్చే ఏర్పాట్లు చేశారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రోడ్డు ప్రక్కన మురుగు కాల్వపై కూర్చోని వినతులు తీసుకుంటుండగా రోడ్డు వెంట వెళ్లేవారు ఆగి ఎంపీ శబరిని చూసి ఆచ్చర్యం వ్యక్తం చేయగా, మరి కొందరు ఎంపీ బైరెడ్డి శబరితో ఫోటోలకు పోటీపడ్డారు.

# ఆధ్యాత్మిక భావం పెరిగేలా గణేష్ మండపాలు ఉండాలి.

**ప్రశాంతంగా, భక్తి భావంతో గణేష్ ఉత్సవాలు జరుపుకుందాం.**

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 26:** నంద్యాల జిల్లాలో ప్రతి సంవత్సరం లాగే వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తి భావం పెరిగేలా జరుపుకుందామని, ప్రతి గణేష్ మండపం వద్ద ఆధ్యాత్మిక భావం ఉట్టి పడేలా ఉత్సవాలు జరుపుకొని, ఎలాంటి సంఘటనలు జరుగకుండా గణపతి విగ్రహాలు నిమజ్జనం జరిగేలా నిర్వహకులు సహకరించాలని నంద్యాల జిల్లా గణేష్ ఉత్సవ కేంద్ర సమితి గౌరవాధ్యక్షులు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం సాయంత్రం నంద్యాల టెక్కె భారతమాత మందిరం రోడ్డు లోని విహెచ్ పి జిల్లా కార్యాలయం లో గణేష్ ఉత్సవ కేంద్ర సమితి జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, దక్షిణ భారత విహెచ్ పి ఉపాధ్యక్షులు యర్రం పురుషోత్తం రెడ్డి, దక్షిణ భారత శ్రీ సరస్వతీ విద్యా మందిరంల ఉపాధ్యక్షులు డాక్టర్. జి. రామకృష్ణా రెడ్డి, బి జె పి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, విహెచ్ పి నంద్యాల జిల్లా అధ్యక్షులు చంద్రమౌళీశ్వర రెడ్డి, ఆర్ ఎస్ ఎస్ ఉమ్మడి జిల్లా సహ కార్యవాహ్ రామాంజనేయులు, నంద్యాల జిల్లా సంఘటన కార్యవహ్ చిలుకూరి శ్రీనివాసులతో పాటు ఏడు నియోజకవర్గాల నుంచి విహెచ్ పి ప్రతినిధులు, గణేష్ ఉత్సవాలు నిర్వాహకులు, హిందూ సంస్థల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా లోని అన్ని శాఖల అధికారుల సహకారంతో ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకుందామని, ప్రతి మండపం వద్ద భక్తి పాటలు మాత్రమే పెట్టాలని, ఆధ్యాత్మిక భావం పెరిగేలా గణేష్ మండపాలు ఉండాలని పిలుపు నిచ్చారు.

# మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగ కార్మికులకు సీఎం ఇచ్చిన హామీల ను అమలు చేయాలి

**మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు సూపర్ సిక్స్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇవ్వాలి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 26:**
రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ లలో పనిచేసే మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులంతా న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోవడం వలన సమ్మెలోకి వెళ్లక తప్పడం లేదని ప్రజలు అర్థం చేసుకొని కార్మికులకు సహకరించాలని కోరుతూ 2వ రోజు కళ్ళకు నల్ల గంతలు నిరసన దీక్షను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటలింగం, యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారి, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న, సీనియర్ నాయకులు కృష్ణయ్య, ఆదాము,మురళి,సతీష్,లతో పాటు 100మంది కి పైగా కార్మికులు పాల్గొన్నారు.
అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటలింగం లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారికి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని, ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని, పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఆప్కాస్ ని రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను మున్సిపల్ కార్మికుల అందరికీ వర్తించేలాగున జీవో వెంటనే విడుదల చేయాలని ఇప్పటికే తల్లికి వందనం అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమని వెంటనే తల్లికి వందనం కూడా ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి అందేలాగున చూడాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబాల్లో వెలుగులు నింపుతామని చెప్పినారని గుర్తు చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులు పట్టణమంతా ప్రజలకు మంచినీరును విడుదల చేయడంలోనూ విద్యుత్ అంతరాయం కలగకుండా చేయడంలోనూ రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని అటువంటి కార్మికులకు కుటుంబాలలో ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం కోసము తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని సమస్తరం నుండి పోరాటం చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేస్తామని, అప్పుడు ప్రజలకు నీరు కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపివేస్తామని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# 50 సంవత్సరాలు నిండిన మహిళలకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి.

**-ఐద్వా కమిటీ డిమాండ్.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 26:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 50 సంవత్సరాలు నిండిన వారందరికీ పెన్షన్ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం,సిఐటియు నాయకులు చిన్న రహిమాన్,నక్కి శ్రీకాంత్ అన్నారు. గురువారం పట్టణంలోని టీచర్స్ కాలనీ నందు ఐద్వా నూతన కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని 50 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పెన్షన్లు అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం దాటిపోయిన ఇచ్చిన హామీ అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వారన్నారు. రాష్ట్రంలోని 50 సంవత్సరాలు అయిన ప్రతి మహిళ ఎప్పుడెప్పుడు మాకు పెన్షన్ వస్తుందోనని ఎదురుచూస్తున్నారని వారు తెలిపారు. అనేకమంది వయసు పైబడి పనులు చేయలేక పింఛన్లపై ఆధారపడి బతికే ఎటువంటి కుటుంబాలు ఈ రాష్ట్రంలో అనేకంగా ఉన్నాయని ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు మంజూరు చేస్తే బతుకు బండి సాగుతుందని పేద కుటుంబాలు కళ్ళలో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రి అని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలో లేనప్పుడు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. సంవత్సర కాలం దాటిపోయిన ఇచ్చిన హామీలు అమలు చేయడంపై శ్రద్ధ పెట్టకుండా కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో నడుస్తూ ప్రజాధనాన్ని వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తూ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించే ధోరణి మారకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అనంతరం టీచర్స్ కాలనీ ఐద్వా శాఖ నూతన కమిటీ అధ్యక్షులుగా యమ్.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులుగా ఎస్.యస్మామీన్,కార్యదర్శిగా ఆశాభి, సహాయ కార్యదర్శిగా మల్లిక, ట్రెజరరీగా షాహిదా లతో పాటు11మందిని నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పట్టణ ఐద్వా నాయకురాలుసీరినా,మాధవి, సూర్యపద్మ, షబానా, చాముండేశ్వరి, సులోచన,జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యువత భారత రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలి.

**-సెట్కూరు సీఈఓ డా!! కె.వేణుగోపాల్**

**ఆంధ్రప్రదేశ్ కర్నూలు జూన్ 26:**
జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూరు కార్యాలయం ఆధ్వర్యంలో నందికొట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంవిధాన్ హత్య దివస్ ను పాటించారు.
సెట్కూరు సిఇఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ (అత్యవసర పరిస్థితి) 1975 జూన్ 25 నుండి అమలులోకి వచ్చి 1977 మార్చి 21న 1977 మార్చి 21 వరకు, అంటే 21 నెలల పాటు కొనసాగిందని తెలిపారు.
అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి 50 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన జూన్ 25న సంవిధాన్ హత్య దివస్ గా జరుపుకోవాలని కేంద్రం ప్రభుత్వం గెజిట్ను విడుదల చేసినదని తెలిపారు.
ప్రభుత్వ ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితి సమయంలో ఎన్నో బాధలు అనుభవించిన వారిని స్మరించుకునే ఉద్దేశంతో, రాజ్యాంగ దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాడిన వారందరికీ నివాళులు అర్పించేందుకు మరియు




ప్రజలకు భారత రాజ్యాంగ విశిష్టత తెలియపరిచే అవగాహనా కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు మరియు అన్నివర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఎమెర్జెన్సీ వంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రజలందరూ ముఖ్యంగా యువత రాజ్యాంగము పట్ల అవహగాహన పెంచుకొని రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాలని కోరారు. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీ సోమ శివా రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఇప్పటికి మూడు సార్లు ఎమర్జెన్సీ విధించినప్పటికీ రెండు సార్లు యుద్ధాల కారణంగా విధిస్తే 1975 జూన్ 25 వ తేదీన విధించిన ఎమర్జెన్సీ చరిత్ర పుటలలో నిలిచిపోయిందని అన్నారు. ఎమర్జెన్సీ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ స్మరించుకునేందుకు ఈ సంవిధాన్ హత్య దివస్ పాటిస్తారని తెలిపారు.
కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రఘు రామాచార్యులు గారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో పత్రికలను సెన్సార్ చేశారని, దాదాపు 100,000 మందికి పైగా ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడిన వారు జర్నలిస్టులు, మరియు అసమ్మతివాదులు జైలు పాలయ్యారని, కేంద్ర ప్రభుత్వం ప్రజలలో చైతన్యం తేవడం కోసం సంవత్సర కాలం పాటు పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఇందులో అన్ని వర్గాల ప్రజలు, యువత భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, కళాశాల అధ్యాపకులు సురేష్ బాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి.

**-భ్రూణ హత్యలు నివారించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి -మానవ రక్త సమూహాలను కనుగొన్న శాస్త్రవేత్త శ్రీ కార్ల్ ల్యాండ్‌స్టైనర్ సేవలు చిరస్మరణీయం**

**మల్కాపురం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి -ఎంపీఈఓ వేణుగోపాల్ రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్26:** శాస్త్రవేత్త శ్రీకార్ల్ ల్యాండ్‌స్టైనర్ వర్ధంతి సందర్భంగా డోన్ మండలంలోని మల్కాపురం ప్రభుత్వ వైద్యశాల నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో మల్కాపురంపిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు అధ్యక్షతన మానవ రక్త సమూహాలను కనుగొన్న శాస్త్రవేత్త శ్రీ కార్ల్ ల్యాండ్‌స్టైనర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఈవో వేణుగోపాల్ రెడ్డి,సూపర్వైజర్ చెన్నయ్య ,పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ ఆనందరావు, ఏఎన్ఎం వనజ, ల్యాబ్ టెక్నీషియన్ వీరభద్రయ్య గౌడ్ , సునీత,స్వాతి వైద్యశాల సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్కాపురం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి, ఎంపీఈఓ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..

మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని మల్కాపురం పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, ఎంపీఈఓ వేణుగోపాల్ రెడ్డి, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.కార్ల్ లాండ్ స్టీనర్ 14 జూన్ 1868 జన్మించారు. ఈయన జీవశాస్త్రవేత్త, వైద్యుడు, పేథాలజిస్టు, రోగనిరోధక శాస్త్రవేత్త. తొలుత రక్తం యొక్క గ్రూపులను గుర్తించిన శాస్త్రవేత్త. ల్యాండ్ స్టీనర్ ను "ఫాదర్ ఆఫ్ ట్రాన్స్ ఫ్యూజన్ మెడిసిన్" అని పిలుస్తారు. ల్యాండ్ స్టీనర్ కు 1930లో వైద్య విభాగంలో నోబెల్ బహుమతి లభించింది. ఈయన 26 జూన్ 1943 న స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటు వారి అడుగుజాడలలో నడవాలని మల్కాపురం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, ఎంపీఈఓ వేణుగోపాల్ రెడ్డి, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.అలాగే డ్రగ్స్ వినియోగము దుష్పరిణామాలు అంశాలపై మల్కాపురం పిహెచ్ సి నందు ఏఎన్ఎంలకు, ప్రజలకు మల్కాపురం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి, ఎంపీఈఓ వేణుగోపాల్ రెడ్డి అవగాహన కల్పించారు.యువతలో డ్రగ్స్ వినియోగం లిక్కర్ వినియోగం వంటివి ఎక్కువయ్యాని యువత బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగించే ఇలాంటి వ్యసనాలు పట్ల విద్యార్థులకు తల్లదండ్రులకు నిరంతరం ప్రజాసేవలో ఉండే ఏఎన్ఎంలు అవగాహనకల్పించాని తెలియజేశారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం, మద్యపానం సేవించి డ్రైవింగ్ చేస్తున్నారని దీనివల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి మరణిస్తున్నారని అన్నారు.భారతదేశం నుండి అలాగే మన ఆంధ్ర దేశం నుండి గంజాయి వంటి మత్తు పదార్థాలను దేశం నుండి సమూలంగా తరిమివేసినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని దీనికి ప్రజల సహకారం అవసరమని అన్నారు. అపరిశుభ్రమైన అనారోగ్యకరమైన అలవాట్లను వదిలేసి క్రమశిక్షణతో వృద్ధిలోకి రావాలని అన్నారు. డ్రగ్స్ పైన అవగాహన కలిగి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో మీరందరూ భాగస్వాములు కావాలని ఇలాంటి కార్యక్రమాలు వల్ల మంచి చైతన్యం కలిగి క్రమశిక్షణతో నడుచుకోవాలని విద్యార్థి దశను చక్కగా చదువుకుంటూ ఉన్నతమైన పౌరులుగా ఎదగడానికి పాటుపడాలని మల్కాపురం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి, ఎంపీఈఓ వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

భ్రూణ హత్యలు నివారించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి.పిసి పీఎన్‌డీటీ (గర్భస్థ పిండ పరీక్ష నివారణ) చట్టం పై మల్కాపురం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి లు వైద్యశాలకు వచ్చిన ప్రజలకు ఏఎన్ఎంలకు అవగాహణ కల్పించారు. వారు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో మన దేశం లో గణాంకాలు పరిశీలిస్తే ఆడపిల్లల నిష్పత్తి తగ్గుతున్నది. కాలానుగుణంగా వస్తున్న మార్పులు వల్ల దంపతులు మగపిల్లాడు పుడితే బాగుంటుందని భావించడం వల్ల ఆడపిల్లల భ్రూణ హత్యలు జరుగుతున్నా కారణంగా ఇలాంటి హత్యలను






నిలువరించేందుకు ప్రభుత్వం 1994లో పిసి పీఎన్‌డీటీ (గర్భస్థ పిండ పరీక్ష నివారణ) చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం పై పూర్తిస్థాయిలో అవగాహనతో అక్రమ లింగనిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై సమాచారం అందించడానికి సమాజంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఈ చట్ట అమలుకు సహకరించాలని మల్కాపురం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు , సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు. ఆడ మగ ఇద్దరూ సమానమేనని, లింగ వివక్ష చూపడం నేరమేనని అన్నారు. ఆడబిడ్డలను పుట్ట నిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దావని మల్కాపురం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. అలాగే ప్రజలకు ఆరోగ్యం పై అవగాహణ కలిపించారు. ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకోవాలని నీళ్ళు శరీరాని తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశు భ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ – ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించాలి. క్రమం తప్పకుండా సరైన సమయానికి టీకాలు వేయించాలి. చిన్నప్పుడు నుంచే పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మల్కాపురం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి, ఎంపీఈఓ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

## ఎన్ హెచ్ ఓ 67 నేషనల్ హైవేపై..
## రోడ్డు దాటాలంటే విద్యార్థుకు భయం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 26:**



కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులు స్కూలుకు రావాలంటే భయాందోళనకు గురవుతున్నట్లు ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండుపోగుల నేపాల్ మాట్లాడుతూ హెచ్ఎం నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులు స్కూల్ ఆవరణలో రావాలంటే కూడా భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు పాఠశాల నుండి విద్యార్థులు ఇంటికి వెళ్లాలంటే నేషనల్ హైవే రోడ్డు దాటాలి రోడ్డు దాటే క్రమంలో పిల్లలకు ఏమవుతుందో అని భయాందోళన గురవుతున్న తల్లిదండ్రులు రోడ్డు దాటుతున్నప్పుడు వాలంటీర్ను నియమించకుండా పాఠశాల హెచ్ఎం నిర్లక్ష్యం వహిస్తున్నారు పిల్లలకి ఏదైనా జరిగితే హెచ్ఎం దే బాధ్యత ఎంపీపీ స్కూల్ సమస్యలపై ఎన్ని మార్లు విద్యార్థి సంఘాలు స్టేట్మెంట్లు ఇచ్చిన కనీసం పిల్లలకు బాత్రూం వసతి కూడా కల్పించలేద మోమోలతో సరిపెట్టుకుంటూ పాఠశాల సమస్యలను పరిష్కరించలేక ఉన్న ఎంఈఓ మొయినుద్దీన్ ను రాగన్న ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు ఏపీ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

## మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా.!

**ఎంపీ బైరెడ్డి శబరి నీ మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ యార్డ్ కమిటి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 26:** నంద్యాల మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి పేర్కొన్నారు.ఎంపీ బైరెడ్డి కార్యాలయంలో ఇటీవల మార్కెట్ యార్డ్ కమిటి నూతన కార్యవర్గం సభ్యులు కలిశారు.నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గుంటుపల్లి హరిబాబు, వైస్ చైర్మన్ రంగ ప్రసాద్,డైరెక్టర్లు పిట్టల మదార్,స్వామి నాయక్,రవి,నూర్ భాష తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నా వంతు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మీపై నమ్మకం ఉంచి మంచి పదవులు ఇచ్చారన్నారు.మార్కెట్ యార్డ్ అంటేనే రైతుల యార్డ్ అన్నారు.రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## వేగం, నాణ్యత, నిష్పక్షపాతంగా ప్రజల సమస్యలను పరిష్కరించాలి.

**రెవిన్యూ రికార్డులను పటిష్టంగా నిర్వహించాలి.**

**- జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్.**



**ఆంధ్ర ప్రగతి పగిడ్యాల, జూన్ 26:** మండలంలో ప్రజల సమస్యలను వేగం, నాణ్యత, నిష్పక్షపాతంగా సత్వరం పరిష్కరించేలా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ మండల అధికారులను ఆదేశించారు. గురువారం పగిడ్యాల మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జేసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డు రూము, కార్యాలయ రికార్డులను పరిశీలించారు. తాసిల్దార్ మరియు సిబ్బంది రోజువారి కార్యక్రమాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను అందించాలన్నారు. పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, రీ సర్వే అంశాలపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ప్రజల సమస్యల పట్ల ఎలాంటి అశ్రద్ధ వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని జేసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు, డీటీలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత జిల్లా కొరకు కృషి చేద్దాం...
# యువతను కాపాడుకుందాం.!

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**డ్రగ్స్ సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవచ్చు.**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 26:**
డ్రగ్స్ రహిత జిల్లా కొరకు పాటుపడి యువతను కాపాడుకునేలా అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు.గురువారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్పీజీ మైదానంలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....దేశంలో మాదకద్రవ్యాలు ఉండకూడదనే నేపథ్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో స్థాయిలో మాదకద్రవ్యాలను నియంత్రించడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో అవగాహన కలిగిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఏ వ్యక్తి అయినా చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు బానిసైతే తన ఎదుగుదలకు తానే అడ్డుకట్టు వేసుకోవడంతో పాటు ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ బంధాలకు దూరమయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించడానికి ప్రతి పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసైతే అతనిని వివరాలు బహిర్గతం చేయకుండా చికిత్స ఇవ్వడం జరుగుతుందన్నారు. భారతదేశ అభివృద్ధిలో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న పిల్లలు టైర్ పంక్చర్ పేస్ట్, కాఫ్ సిరప్ ద్వారా మత్తుకు చేరువవుతున్నారన్నారు. అదే విధంగా యువత ఫోన్స్, ట్యాబ్స్ కు అలవాటు పడి చెడు అలవాట్లుకు బానిసవుతున్నారన్నారు. పెద్దలు చెప్పిన మాటలు విని సమాజానికి ఉపయోపడే పనులు చేసేలా చూడాలన్నారు. అంతేకాకుండా పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయులు డ్రగ్స్ వ్యతిరేకంగా సూచనలు, వీడియోలు ప్రదర్శించాలన్నారు. అదే విధంగా నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ... మాదకద్రవ్యాలకు అలవాటుపడిన యువత వివిధ రకాల నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. గతంలో కూడా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరి సహకారంతో 39 కేజీల గంజాయి సీజ్ చేయడంతో పాటు 53 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటున్నారని తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబరు ఫోన్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనపరులకు ప్రభుత్వ ఆసుపత్రిలో రీహాబిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు చాలా కఠినతరంగా ఉంటాయని, డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యం కలిగి ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు.అంతకుముందు రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి తనయుడు ఫయాజ్, ఎక్సైజ్ ఎస్పీ, జిల్లా వైద్యాధికారి, రీహాబిలిటేషన్ సెంటరు డాక్టర్లు పాల్గొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పలు సూచనలు చేశారు. అదే విధంగా విద్యార్థినిలు కూడా పాల్గొని మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం ప్రజలకు అవగాహన కల్పించడానికి ఎస్పీజీ మైదానం నుండి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా బహిరంగ ర్యాలీని కలెక్టర్, ఎస్పీలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎస్పిజి మైదానం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు వెళ్లి తిరిగి ఎస్పీజీ మైదానం చేరుకుంది. అక్కడే మానవహారాన్ని నిర్వహించి పాల్గొన్న అందరితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఐసిడిఎస్ పిడి లీలావతి, మున్సిపల్ కమీషనర్ శేషన్న, పోలీస్ శాఖ డిఎస్పీలు, ఎస్సైలు, వివిధ శాఖల అధికారులు, ఎన్సిసి, కళాశాల, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**-మంత్రి ఎన్ఎండి ఫరూక్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 26:**
పార్టీలకు అతీతంగా... అభివృద్ధి ధ్యేయంగా...ప్రజా సమస్యలను తీరుస్తూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి టౌన్ స్థాయి నాయకులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు త్వరితగతిన తీర్చాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీల నియామక ప్రక్రియ కు టిడిపి అధిష్టానం అబ్జర్వర్లను నియమించడం జరిగిందని ఈరోజు వారిని నంద్యాల నియోజకవర్గ ప్రజలకు క్లస్టర్ , యూనిట్ , బూత్ ఇన్చార్జ్ లకు పరిచయం చేయడం జరిగిందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ని బలోపేతం చేయడానికి పార్టీ అధిష్టానం నంద్యాలకు ఆరు మంది అబ్జర్వర్లను నియమించడం జరిగిందని వారిని నందాల నియోజకవర్గానికి పరిచయం చేయడం జరిగింది .. రెగ్యులర్ అబ్జర్వర్ గా పోతురాజు రవికుమార్ , ఎలక్షన్ అబ్జర్వర్ 1 గా ఆలం నరసనాయుడు , ఎలక్షన్ అబ్జర్వర్ 2 గా నబి సాబ్ , గోస్పాడు మండల అబ్జర్వర్ గా నంద్యాల రామేశ్వర్ రెడ్డి , నంద్యాల మండల అబ్జర్వర్ గా ఆన్సర్ భాష , నంద్యాల టౌన్ అబ్జర్వర్ గా కోరికె ఫణిరాజ్ లను నియమించడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలియజేశారు. అలాగే నంద్యాల తెలుగుదేశం పార్టీ పూర్తిగా ప్రక్షాళన చేసి పూర్తిస్థాయి కమిటీలను వేసి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అన్ని కమిటీలను వేయాలని తెలిపారు అలాగే రాష్ట్ర నామినేటర్ పోస్టుల్లో నిరాశ ఎదురైన వారికి పార్టీ పోస్టులలో నియమించాలని పార్టీ అధిష్టానం తెలియజేసినట్లు తెలిపారు అలాగే యువతను ప్రోత్సహించే విధంగా కమిటీలలో యువకులకు మహిళలకు ప్రత్యేక స్థానం కేటాయించాలని తెలిపారు అలా చేస్తూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి



, రాష్ట్ర కార్యదర్శులు జిల్లెల్ల శ్రీరాములు , ఏవిఆర్ ప్రసాద్ , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , చాబోలు ఇలియాస్, మహబూబ్ వలి, పట్టణ అధ్యక్షులు ఖలీల్, మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి మరియు కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ , యూనిట్ , బూత్ ఇంచార్జ్ లు మరియు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల సమస్య !

**జూన్ 26ఆంధ్ర ప్రగతి**
స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లీయర్ చేయడంతో పాటు, డెడ్‌లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్‌ఓగా పూర్తి చేయాలని హైకోర్డు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్త చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది. మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్దత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల పక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో




ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతందా
అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల పక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు. సానుకూలతనూ వ్యక్తం చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సమగ్ర కులగణన సర్వే వివరాలు, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు ఆధారంగా నేరుగా
బీసీలకు నేరుగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటిస్తే వచ్చే న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో.. ప్రభుత్వం ఏం చేస్తుందన్న చర్చ సాగుతోంది. ఓ రకంగా ఇది అంత సులవైన విషయం కాదు. ప్రభుత్వ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది.

# విభజన చట్టం మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

## పదేళ్లయినా నేటికీ అమలు కాని నిర్ణయం -జనాభా లెక్కల తరవాతే డీలిమిటేషన్ ఛాన్స్

**న్యూఢిల్లీ,జూన్ 26ఆంధ్ర ప్రగతి**



ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనిపైనా చంద్రబాబు ఒత్తిడి చేసే అవకాశం లేకపోలేదు. అయితే జనాభా గణన జరిగే వరకు వేచి చూస్తారని అంటున్నారు. జనభా లెక్కలు తేలాక ఎలాంటూ డీ లిమిటేషన్ జరగవచ్చని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా
నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

# 9 ఏళ్లలో నేనే సీఎం

## సంగారెడ్డి జిల్లా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్,**జూన్ 26ఆంధ్ర ప్రగతి** మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్దాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# ఇంద్రకీలాద్రిపై వారాహి ఉత్సవాలు

## నెలరోజుల పాటు ఆషాఢమాస వేడుకలు

## తొలిసారెను సమర్పించిన ఇవో దంపతులు

విజయవాడ,**జూన్ 26ఆంధ్ర ప్రగతి**



: ఇంద్రకీలాద్రిపై ఆషాఢ సారె మహోత్సవం కొనసాగుతోంది. స్వర్ణాభరణాలతో పసిడికాంతులు వెదజల్లే కనకదుర్గమ్మను ఆడపడుచుగా భావించి భక్తులు సారెను తీసుకొస్తున్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాఢ మాసం సందర్భంగా..గురువారం నుంచి జులై 24 వరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శీనానాయక్ దంపతులు అమ్మవారికి ఆషాఢ సారెను సమర్పించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలారి నకదుర్గమ్మ ఆలయం లో గురువారం నుంచి నెల రోజులపాటు వారాహి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఈవో శీనానాయక్ దంపతులు తొలి సారెను సమర్పించారు. మేళతాళాలతో మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి సారే సమర్పించారు. పసుపు, కుంకుమ, పువ్వులు, గాజులు, చలిమిడి, గోరింటాకు అమ్మవారికి శేష వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఈవో శీనానాయక్ మీడియాతో మాట్లాడారు. తమ చేతుల మీదుగా అమ్మవారికి సారె సమర్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆషాఢ మాసంలో అమ్మవారిని తమ పుట్టింటికి రమ్మని వేడుకుంటూ సారె సమర్పించామన్నారు. ఆషాఢ మాసంలో నెల రోజులపాటు అంగరంగ వైభవంగా సారే సమర్పణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. తెలంగాణ నుంచి అమ్మవారికి ఈనెల 29వ తేదీన బంగారు బోనం సమర్పిస్తారని చెప్పుకొచ్చారు. ఈ మాసంలోనే అమ్మవారికి శాఖాంబరి ఉత్సవాలు జరుగుతాయన్నారు. జులై 8 , 9, 10 తేదీల్లో శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈరోజు నుంచి నెల రోజులపాటు ఇంద్రకీలాద్రిపై వారాహి ఉత్సవాలు జరుగుతాయని ఈవో శీనానాయక్ వెల్లడించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు భక్తులు సారెను సమర్పించడం ఆనవాయితీ. తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక నుంచీ దుర్గమ్మకు భక్తులు సారె సమర్పిస్తారు. మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి పూజలు చేస్తారు. మూలవిరాట్ దర్శనం అనంతరం ఉత్సవమూర్తికి సారెను సమర్పిస్తారు. కాగా, వైదిక కమిటీ సూచనల మేరకు హోమ గుండాలు, భక్తులు కూర్చునేందుకు తివాచీలు ఏర్పాటు తదితర అంశాలపై ఈవో శీనా నాయక్ ఇప్పటికే అధికారులకు పలు సూచనలు చేశారు. వారాహి అమ్మవారి నవరాత్రుల గురించి ప్రచారం చేసి విజయవంతం చేయాలని పలు విభాగాలకు ఆదేశాలిచ్చారు. వారాహి ఉత్సవాలు జులై 24వ తేదీ వరకూ నిర్వహించనున్నారు.

------

# ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు కోటి విరాళం



తిరుమల,**జూన్ 26ఆంధ్ర ప్రగతి** తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు గూగుల్ వైస్ ప్రెసిడెంట్, ఎన్ఆర్ఐ తోట చంద్రశేఖర్ రూ.కోటి విరాళం అందించారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి దీనికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను బీఆర్ నాయుడు అభినందించారు. మరోవైపు అమలాపురం వాసి నిమ్మకాయల సత్యనారాయణ తితిదేకు 2వేల హెల్మెట్లను అందించారు. తితిదే ఛైర్మన్‌ను కలిసి రూ.15లక్షల విలువైన హెల్మెట్లను విరాళంగా అందజేశారు.

# సత్వరంగా ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం

## జలహారతి కార్పోరేషన్ ఏర్పాటు



అమరావతి,**జూన్ 26ఆంధ్ర ప్రగతి** ఆంధప్రదేశ్ ప్రభుత్వం జలహారతి కార్పొరేషన్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసింది. విజయవాడ కేంద్రంగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది పోలవరం- బనకచర్ల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్పొరేషన్. అలాగే ఇతర ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేందుకూ పని చేస్తుంది. విజయవాడలో జలవనరుల శాఖ కార్యాలయంలో 'జలహారతి' కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటైంది. బనకచర్లతోపాటు ఇతర ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేలా ఈ సంస్థకు బాధ్యతలు అప్పగించింది ఏపీ ప్రభుత్వం. కాగా, తెలుగు రాష్ట్రాల్లో పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు వివాదంగా మారిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు చంద్రబాబు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తెలంగాణ నీళ్లను ఏపీ దోచుకుపోవాలని చూస్తోందంటూ ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్టు కోసం తాజాగా జలహారతి కార్పొరేషన్ లిమిటెడ్ ని ఏపీ సర్కార్ ఏర్పాటు చేసింది. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. అయితే దీనిపై తెలంగాణ సర్కార్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి. అమరావతి కేంద్రంగా పనిచేయనున్న ఈ సంస్థను 100 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తున్నట్టు సర్కార్ పేర్కొంది. ఈ సంస్థకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఛైర్మన్‌గా, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు వైస్ ఛైర్మన్‌గా, ముఖ్య కార్యదర్శి సీఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు.

--------------

# రెండో టెస్ట్‌కు బుమ్రా దూరం

న్యూఢిల్లీ: రెండో టెస్ట్ ముందు భారత జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలేలా ఉంది. టీమిండియా ఎంతో ఆధారపడిన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా బర్మింగ్‌హామ్ టెస్ట్‌కు దూరమవుతాడన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. తొలి టెస్ట్‌లో మిగతా పేసర్లు విఫలమైనా బుమ్రా ఒంటరి పోరాటం చేశాడు. అయితే, పనిభారం నిర్వహణలో భాగంగా బర్మింగ్‌హామ్ టెస్ట్‌కు బుమ్రాకు విశ్రాంతినివ్వాలని మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్టు సమాచారం. దీంతో లార్డ్స్‌లో జరిగే మూడో టెస్ట్‌కు అతడు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. అయితే, లీడ్స్‌లో అనూహ్యంగా ఓటమిపాలైన భారత్.. పుంజుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత మాజీ ఆటగాడు రవిశాస్త్రి చెప్పాడు. బుమ్రాకు విశ్రాంతినిస్తే భారత్ 0-2తో వెనుకబడే ప్రమాదం ఉందని హెచ్చరించాడు. 'ఈ సిరీస్‌లో మూడు టెస్టులు మాత్రమే ఆడతానని బుమ్రా చెప్పాడు. కానీ, అవి ఏవేవో చెప్పలేదు. ఒకవేళ రెండో మ్యాచ్‌కు దూరమైతే.. లార్డ్స్ టెస్ట్‌లో కచ్చితంగా ఆడాలనుకొంటాడు. అయితే, బర్మింగ్‌హామ్‌లో బుమ్రా బరిలోకి దిగకపోతే భారత్ 0-2తో వెనుకబడుతుంది. టీమిండియా పోటీలో ఉండాలంటే మాత్రం బుమ్రా ఆడితీరాల'ని శాస్త్రి చెప్పాడు. ఇంగ్లండ్ బౌలింగ్ బలహీనంగా ఉండడంతోపాటు ఆ టీమ్‌ను గాయాల బెడద వెంటాడుతోందన్నాడు. వీటిని అవకాశాలుగా మలచుకొని భారత్ పంచ్ ఇవ్వాలని సూచించాడు. అలా జరగాలంటే టీమ్‌లో బుమ్రా ఉండాలని అన్నాడు.






## హైదరాబాద్‌లో జాతీయ బాక్సింగ్

# బరిలో లవ్లీనా నిఖత్

హైదరాబాద్ ఎలీట్ మహిళల జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్‌కు రంగం సిద్ధమైంది. శనివారం నుంచి హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఒలింపియన్లు నిఖత్ జరీన్, లవ్లీనా బొర్గోహైన్, ప్రపంచ యూత్ మాజీ చాంపియన్ అంకుషిత బోరో బరిలోకి దిగుతున్నారు. మొత్తం 15 రాష్ట్రాలకు చెందిన వందమందికి పైగా బాక్సర్లు 10 కేటగిరీల్లో తలపడనున్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ బాక్సింగ్ సమాఖ్య సంయుక్తంగా ఈ టోర్నీని నిర్వహిస్తున్నాయి.

## ఆరుగురు క్రీడాకారులకు యూపీలో

# ప్రభుత్వ ఉద్యోగాలు



ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రింకూ సింగ్‌తో పాటు అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరు తెచ్చిన మరో ఆరుగురు క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయించింది. భారత స్టార్ క్రికెటర్ రింకూ సింగ్ గురించి తెలియని వారుండరు. ఇటీవల రింకూసింగ్‌కు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ఉద్యోగం లభించింది. అయితే ఈ గౌరవం పొందిన వారిలో రింకూ సింగ్ మాత్రమే కాకుండా మరో ఆరుగురు క్రీడాకారులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాలలో నియమించాలని నిర్ణయించింది. ఈ క్రీడాకారులందరూ అంతర్జాతీయ స్థాయిలో దేశం కోసం పతకాలు సాధించి దేశ గౌరవాన్ని పెంచారు. ఇప్పుడు వారి కృషికి గుర్తింపుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వారికి ప్రభుత్వం సేవలో స్థానం కల్పిస్తోంది. ఇటీవల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ సింగ్ అధ్యక్షతన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఎంపిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 7 మంది క్రీడాకారులను వారి కృషికి గుర్తింపుగా వివిధ విభాగాలలో నియమించాలని సిఫార్సు చేయబడింది. ఈ క్రీడాకారులందరి నియామకం ప్రత్యక్ష ఎంపిక ప్రక్రియ కింద జరిగింది, ఇది అంతర్జాతీయ పతక విజేత క్రీడాకారులకు మాత్రమే వర్తిస్తుంది. యూపీ సర్కారు క్రీడాకారులను నియమించినప్పటికీ సంబంధిత విభాగాల నిబంధనల ప్రకారం క్రీడాకారులు తదుపరి 7 సంవత్సరాలలోపు తమ విభాగానికి సంబంధించిన అన్ని అర్హతలను పూర్తి చేయాలి. తద్వారా వారికి ఉద్యోగంలో పదోన్నతి లభిస్తుంది. వారు అలా చేయలేకపోతే వారికి పదోన్నతి లభించదు. ప్రభుత్వం నియామక ప్రక్రియను ప్రారంభించింది. దీనిలో భాగంగా రింకూ సింగ్‌కు డాక్యుమెంట్ల కోసం ఒక లేఖ కూడా పంపబడింది.

.......

# సూర్యకుమార్ యాదవ్ సర్జరీ సక్సెస్

బంగ్లాదేశ్ టూర్‌కు దూరం కానున్న సూర్యకుమార్ టీమిండియా క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్‌కు సర్జరీ పూర్తయింది. జర్మనీలో సూర్యకు స్పోర్ట్స్ హెర్నియాకు విజయవంతంగా సర్జరీ చేశారు డాక్టర్లు. దీని గురించి సూర్య కుమార్ యాదవ్ సోషల్ మీడియాలో ఆపరేషన్ తర్వాత ఒక ఫోటోను షేర్ చేస్తూ అప్‌డేట్ ఇచ్చాడు. 34 ఏళ్ల సూర్యకుమార్ యాదవ్ భారత క్రికెట్ జట్టుకు టీ20 కెప్టెన్‌గా సేవలు అందిస్తున్నాడు. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత బీసీసీఐ సూర్యకు టీ20 సారథ్య బాధ్యతలు అప్పగించింది. సూర్యకుమార్ యాదవ్ తన సోషల్ మీడియా అకౌంట్లో ఓ ఫోటోను షేర్ చేస్తూ, "లైఫ్ అప్‌డేట్, పొత్తికడుపు కుడి దిగువ భాగంలో స్పోర్ట్స్ హెర్నియాకు సర్జరీ పూర్తయింది. సర్జరీ సక్సెస్. ఇప్పుడు నేను కోలుకుంటున్నానని చెబుతున్నందుకు సంతోషంగా ఉంది. క్రికెట్ స్టేడియంలోకి సాధ్యమైనంత త్వరగా తిరిగి రావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అని రాసుకొచ్చాడు. భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఇంగ్లండ్‌లో పర్యటిస్తోంది. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు పూర్తయింది. దీని తర్వాత టీమిండియా ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనలో వన్డే సిరీస్ ఆడుతుంది, ఆ తర్వాత టీ20 సిరీస్ ఆడుతుంది. మొదటి టీ20 ఆగస్టు 26న, చివరి మ్యాచ్ ఆగస్టు 31న షెడ్యూల్ చేశారు. సూర్య కుమార్ యాదవ్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం



కనిపించడం లేదు. స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్ తర్వాత కోలుకోవడానికి 6 నుంచి 12 వారాల వరకు సమయం పడుతుంది. పూర్తి ఆరోగ్యంతో సూర్య మళ్లీ బ్యాట్ పట్టాలంటే మూడు నెలలు టైం పట్టేలా ఉంది. టీ20లో తరువాత మేజర్ ఈవెంట్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనుంది. భారత్, శ్రీలంకలో హైబ్రిడ్ మోడల్‌లో ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి- మార్చిలో నిర్వహించనుంది. ఇందులో మొత్తం 20 జట్లు తలపడతాయి. ఈ పొట్టి ప్రపంచ కప్‌లో టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ వ్యవహరించనున్నాడు. టీమిండియాకు లేటు వయసులో ఎంట్రీ ఇచ్చాడు. 30 ఏళ్ల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన సూర్యకుమార్ యాదవ్ 1 టెస్ట్, 37 వన్డేలు, 83 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. వన్డేలు, టీ20లలో అతను 773 రన్స్, 2598 పరుగులు చేశాడు. వన్డేలలో సూర్య 4 హాఫ్ సెంచరీలు సాధించాడు. వన్డే ఫార్మాట్లో ఒక్క సెంచరీ లేని సూర్య టీ20ల విషయానికి వస్తే ఈ ఫార్మాట్‌లో 4 సెంచరీలు బాదేశాడు. 21 టీ20 అర్ధ శతకాలు సాధించాడు. స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్‌కు ముందు సూర్య ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ఆడాడు. ముంబై క్వాలిఫయర్స్ వెళ్లడంలో కీలకపాత్ర పోషించాడు. సూర్య 16 ఇన్నింగ్స్‌లలో 717 పరుగులు చేయగా, ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2012లో %ఖూా% అరంగేట్రం చేసిన సూర్య 4 సంవత్సరాల పాటు కేకేఆర్ జట్టుకు ఆడాడు. 2018లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతూ కీలక ఇన్నింగ్స్‌లు ఆడి పరుగుల వరద పారించాడు. టీమిండియా తలుపు తట్టి టీ20ల్లో నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు.

# హ్యాట్రిక్ టైటిళ్లతో భారత్ చరిత్ర

## ఆసియా స్క్వాష్ డబుల్స్ చాంపియన్




కౌలాలంపూర్: ఆసియా స్క్వాష్ డబుల్స్ చాంపియన్‌షిప్‌లో భారత్ మూడు టైటిళ్లతో క్లీన్‌స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. పురుషుల, మహిళల డబుల్స్‌తోపాటు మిక్స్‌డ్ విభాగంలోనూ భారత్ జయభేరి మోగించింది. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో అభయ్ సింగ్-వెలవన్ జోడీ 9-11, 11-5, 11-5తో పాకిస్థాన్‌కు చెందిన నూర్-నాసిర్‌పై గెలిచింది. మహిళల డబుల్స్ తుది పోరులో జోష్న చినప్ప-అనాహత్ సింగ్ జంట 8-11, 11-9, 11-10తో మలేసియాకు చెందిన ఐన్నా అమనీ-జిన్ యింగ్‌పై, మిక్స్‌డ్‌లో అభయ్-అనాహత్ సింగ్ జోడీ 11-9, 11-7తో మలేసియా జంట రేచల్ అర్నాల్డ్-అమీషన్‌రాజ్ చంద్రన్‌పై విజయం సాధించాయి. దీంతో అభయ్, అనాహత్ డబుల్ టైటిల్స్ సాధించినట్టయింది.

## టీమిండియా ఓటమిపై

# మాటల యుద్ధం



భారత క్రికెట్ జట్టు ఇంగ్లండ్‌తో లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్‌లో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు కెప్టెన్‌గా తొలిసారి వ్యవహరించిన శుభ్‌మన్ గిల్‌తో సహా నలుగురు భారత బ్యాటర్లు సెంచరీలు నమోదు చేశారు. ఒకే టెస్ట్‌లో భారత్ తరఫున ఐదు సెంచరీలు చేయడం చరిత్రలో ఇదే మొదటిసారి. అయితే ఐదు సెంచరీలు నమోదు చేసిన జట్టు ఓడిపోవడం కూడా ఇదే తొలిసారి. దీనిపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్, భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ మధ్య సోషల్ మీడియాలో మాటల యుద్ధం జరిగింది. మైఖేల్ వాన్, వసీం జాఫర్ మధ్య సోషల్ మీడియాలో తరచూ ఇలాంటి సరదా చర్చలు జరుగుతుంటాయి. ఒకరినొకరు ఆటపట్టించే అవకాశాన్ని వీరు ఎప్పుడూ వదులుకోరు. ఇంగ్లండ్ భారత్‌ను తొలి టెస్ట్‌లో ఓడించిన తర్వాత మైఖేల్ వాన్ కూడా అదే చేశాడు. మైఖేల్ వాన్ ఎక్స్ వేదికగా వసీం జాఫర్‌ను ట్యాగ్ చేస్తూ.. "ఈవెనింగ్ వసీం జాఫర్.. మీరు బాగున్నారని ఆశిస్తున్నాను. 1-0" అని రాసుకొచ్చాడు. ఇంకేముంది.. వసీం జాఫర్ కూడా వెంటనే బదులిచ్చాడు. మాజీ భారత క్రికెటర్ వసీం జాఫర్ తన హాస్యపూరిత పోస్టులతో తరచుగా వార్తల్లో నిలుస్తుంటారు. వసీం జాఫర్ మైఖేల్ వాన్ భారత బ్యాటింగ్‌ను చూసి ఆశ్చర్యపోయినప్పటి ఒక ఫోటోను షేర్ చేశాడు. ఆ ఫోటోతో పాటు " ఒక యువ భారత జట్టు మిమ్మల్ని ఈ విధంగా ఇబ్బంది పెట్టినందుకు సంతోషిస్తున్నాను. విజయాన్ని ఆస్వాదించు మైఖేల్.. మేము తిరిగి వస్తాం" అని రాసుకొచ్చాడు. అయినా మైఖేల్ వాన్ ఆగలేదు. దీనికి కూడా బదులిస్తూ "ఇప్పుడు 4-0 కూడా కావచ్చు వసీం" అని రాసుకొచ్చాడు. టీమిండియా తొలి టెస్టులో చివరిరోజు వరకు గట్టి పోటీ ఇచ్చింది. అయితే భారత్ ఓటమికి ప్రధాన కారణాలు చెత్త ఫీల్డింగ్, లోయర్ ఆర్డర్ బ్యాటర్ల వైఫల్యం, బౌలింగ్ లోపాలు, రిషబ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు కొట్టినా, వికెట్ కీపర్‌గా అతని నుంచి చాలా తప్పులు జరిగాయి. చివరి రోజు ఇంగ్లాండ్ కు విజయం కోసం 350 పరుగులు అవసరం కాగా.. వారు 5 వికెట్ల తేడాతో విజయం సాధించారు. ఓపెనర్ బెన్ డకెట్ 149 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. రెండో టెస్ట్ జులై 2న జరగనుంది.

## విశాఖ ఇండస్ట్రీస్ కేసులో

# హెచ్‌సీఏకు ఎదురుదెబ్బ




ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో వ్యాపార ప్రకటనల హక్కులకు సంబంధించి విశాఖ ఇండస్ట్రీసతో జరిగిన ఒప్పందం విషయంలో హైదరాబాద్ క్రికెట్ సంఘానికి (హెచ్‌సీఏ) ఎదురుదెబ్బ తగిలింది. విశాఖ ఇండస్ట్రీస్‌తో జరిగిన ఒప్పందాన్ని అమలు చేయనందుకు హెచ్‌సీఏ రూ.25 92 కోట్లు చెల్లించాలని, ఈ మొత్తం చెల్లించే వరకు 18 శాతం వడ్డీ లెక్కగట్టాలని అర్బిట్రేషన్ అవార్డు జారీ అయింది. ఈ అవార్డును హెచ్‌సీఏ 2016లో కమర్షియల్ కోర్టులో సవాల్ చేయగా 2024లో కమర్షియల్ కోర్టు హెచ్‌సీఏ పిటిషన్‌ను కొట్టేసింది. కమర్షియల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ హెచ్‌సీఏ హైకోర్టులో అప్పీల్ చేసింది. కాగా హైకోర్టులో సైతం హెచ్‌సీఏకు ఎదురుదెబ్బ తగిలింది. హెచ్‌సీఏకు వ్యతిరేకంగా జారీ అయిన అర్బిట్రేషన్ అవార్డును హైకోర్టు సమర్థించింది. హెచ్‌సీఏ ఏ దశలోనూ న్యాయబద్ధంగా ఆట ఆడలేదని.. కనీసం అవార్డుకు సంబంధించిన చట్టబద్ధమైన సెక్యూరిటీ డిపాజిట్ కూడా చేయలేదని హైకోర్టు తప్పుబట్టింది. హెచ్‌సీఏ క్రీడాస్ఫూర్తిలేని తన అసలు రంగును బయటపెట్టిందని హైకోర్టు వ్యాఖ్యానించింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# 1960 నేపథ్యంలోని కథ ..
# కోలీవుడ్ కి నాని?

కోలీవుడ్ కి నాని .. ఓ తమిళ సినిమాలో ఆయన చాలా కీలకమైన పాత్రను పోషించనున్నాడనే టాక్ ఇప్పుడు బలంగా వినిపిస్తోంది. అందుకు సంబంధించి రంగం సిద్ధమైందని అంటున్నారు. ఇటీవల తెలుగులో నాని నటించిన 'హిట్ 3' సినిమా భారీ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాలో కార్తీ ఒక కీలకమైన పాత్రలను పోషించాడు. 'హిట్ 4'లో హీరోగా చేసేది కార్తీనే. ఇక తమిళంలో తను చేసే సినిమాలో ఒక కీలకమైన పాత్రను చేయమని కార్తీ కోరడంతో నాని అందుకు అంగీకరించాడని అంటున్నారు. గతంలో వెట్రి మారన్ దగ్గర అసిస్టెంట్ గా పనిచేసిన తమిజ్ ఈ సినిమాకి దర్శకుడు. జులై నుంచి ఈ సినిమా సెట్స్ పైకి వెళుతుందని చెబుతున్నారు. 1960ల నాటి కాలంలో .. రామేశ్వరం సముద్రతీర నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని సమాచారం.

ఇటీవలే 'సర్దార్ 2' సినిమాను పూర్తి చేసిన కార్తీ, ప్రస్తుతం 'ఖైదీ 2' సినిమా పనులతో బిజీగా ఉన్నాడు. వచ్చే నెల నుంచి తమిజ్ ప్రాజెక్టుపైకి వెళతాడు. కెరియర్ పరంగా కార్తీకి ఇది 29వ సినిమా. ఈ సినిమా కోసం ఆల్రెడీ నివిన్ పౌలీనీ .. జయరామ్ ను ఎంపిక చేశారు. ఈ సినిమాకి నాని ఓకే అనడంలో ఎంతవరకూ నిజముందనేదే తేలాలి.

# 'కూలీ' నుంచి అదిరిపోయే అప్‌డేట్..
# రజనీ 'చికిటు' పాట హల్‌చల్!



సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న చిత్రం 'కూలీ'. భారీ అంచనాల నడుమ తెరకెక్కుతున్న ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా సినిమా నుంచి మొదటి పాట 'చికిటు'ను గురువారం విడుదల చేశారు. ఈ పాట విడుదలైన అతి తక్కువ సమయంలోనే సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటూ, యూట్యూబ్‌లో లక్షల కొద్దీ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది.యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ స్వరపరిచిన ఈ 'చికిటు' పాటలో రజనీ తనదైన స్టైల్‌తో అభిమానులను ఉర్రూతలూగించారు. కేవలం రజనీ మాత్రమే కాకుండా సంగీత దర్శకుడు అనిరుధ్, సీనియర్ నటుడు టి. రాజేందర్ కూడా ఈ పాటలో స్టెప్పులేయడం విశేషం. వీరి ముగ్గురి కాంబినేషన్‌లో వచ్చిన ఈ పాట ప్రేక్షకులకు కనుల పండువ చేస్తోంది. అనిరుధ్ అందించిన మాస్ బీట్, రజనీ ఎనర్జీ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ పాటను తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లోనూ ఏకకాలంలో విడుదల చేశారు. దీంతో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది.

'కూలీ' చిత్రాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రజనీకాంత్‌తో పాటు బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్, టాలీవుడ్ కింగ్ నాగార్జున, కన్నడ స్టార్ ఉపేంద్ర, నటి శ్రుతిహాసన్, సీనియర్ నటుడు సత్యరాజ్, మలయాళ నటుడు సౌబిన్ షాహిర్ వంటి భారీ తారాగణం నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. లోకేశ్ కనగరాజ్ మార్క్ యాక్షన్, రజనీకాంత్ స్టైల్ కలగలిసి ఈ సినిమా ఓ సరికొత్త అనుభూతిని అందిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

ప్రస్తుతం శరవేగంగా ప్రచార కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రం ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. 'చికిటు' పాటతో మొదలైన ప్రమోషన్ల జోరు, సినిమా విడుదలయ్యే వరకు కొనసాగుతుందని చిత్ర యూనిట్ వర్గాలు తెలిపాయి. ఈ పాట సృష్టిస్తున్న హంగామా చూస్తుంటే, 'కూలీ' బాక్సాఫీస్ వద్ద కూడా రికార్డులు సృష్టించడం ఖాయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మిల్కీ బ్యూటీ క్రేజీ లైనప్

ఇండస్ట్రీలోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫామ్ ను కంటిన్యూ చేస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. ఇప్పటికి కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్న తమన్నా మొన్నీమధ్య ఓదెల2 సినిమాతో ఆడియన్స్ ముందుకొచ్చింది. తమన్నా ప్రధాన పాత్రలో నటించిన ఓదెల2 భారీ అంచనాలతో వచ్చినప్పటికీ ఆ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది. ఓదెల2 తర్వాత రైడ్2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసి ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న తమన్నా చేతిలో ప్రస్తుతం పలు ప్రాజెక్టులున్నాయి. ఓదెల2 తర్వాత తమన్నా తెలుగులో మరో సినిమాకు సైన్ చేయకపోయినా బాలీవుడ్ లో మాత్రం అమ్మడు పలు సినిమాలకు సైన్ చేసింది. తమన్నా లైనప్, ఆ సినిమాల డైరెక్టర్లు చూస్తుంటే తమన్నా అప్ కమింగ్ ప్రాజెక్టులపై ఆసక్తి పెరుగుతుంది. బాలీవుడ్ లోని స్టార్ డైరెక్టర్లతో తమన్నా సినిమాలు చేస్తోంది. అందులో భాగంగానే మిల్కీ బ్యూటీ రోహిత్ శెట్టి దర్శకత్వంలో ఓ బయోపిక్ లో నటించనుంది. జాన్ అబ్రహం మరియు రోహిత్ శెట్టి కలయికలో వస్తోన్న ఓ బయోపిక్ లో తమన్నా ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. దాంతో పాటూ బాలీవుడ్ హిట్ మూవీ నో ఎంట్రీకి సీక్వెల్ గా వస్తోన్న నో ఎంట్రీ2 లో తమన్నాకు అవకాశం లభించిందని సమాచారం. అనీస్ బాజ్మీ దర్శకత్వంలో వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, దిల్జీత్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటోంది. ఆల్రెడీ డైరెక్టర్ తమన్నాకు నెరేషన్ ఇవ్వగా కథ నచ్చి ఆమె సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. త్వరలోనే షూటింగ్ ను మొదలుపెట్టి, కుదిరితే ఈ ఏడాదే సినిమాను రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. ఇక అజయ్ దేవగణ్, డైరెక్టర్ జగన్ శక్తితో కలిసి చేస్తున్న రేంజర్ అనే ఫారెస్ట్ అడ్వెంచర్ ఫిల్మ్ లో తమన్నా హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న రేంజర్ సినిమాలో సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు. గతంలో అజయ్ దేవగణ్- తమన్నా కాంబినేషన్ లో హిమ్మత్ వాలా రాగా ఆ సినిమా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు వారిద్దరి కలయికలో సినిమా వస్తోంది. ఇవి కాకుండా అరుణబ్ కుమార్, దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రాకు జోడీగా వివాన్ అనే సినిమాలో కూడా తమన్నా నటిస్తోంది. ఇవి చేస్తూనే టాలీవుడ్, కోలీవుడ్ లో మరిన్ని సినిమాలను లైన్ లో పెట్టడానికి తమన్నా కథలు వింటూ చాలా బిజీగా ఉంటోంది.



# చిరంజీవి-నాగార్జున మల్టీస్టారర్?

మెగాస్టార్ చిరంజీవి- కింగ్ నాగార్జునలను ఒకే ఫ్రేమ్ లో చూడాలని మెగా-అక్కినేని అభిమానులు ఎంతగా ఆశపడుతున్నారో? మాటల్లో చెప్పలేనిది. ఇండస్ట్రీలో ఇద్దరు బెస్ట్ ఫ్రెండ్స్ కావడంతో ఆ కలయికను వెండి తెరపై చూడాలని ఎంతో ఆశిస్తున్నారు. ఆ కాంబినేషన్ లో సినిమా ఎప్పుడు ఉంటుందా? అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఆ ఛాన్స్ ఎప్పుడొస్తుందో చూడాలి. కానీ ఈ కాంబినేషన్ ని తెరపై ఆవిష్కరించిన దర్శకుడు మాత్రం ఎంతో అదృష్టవంతుడై ఉండాలి.చిరు-నాగ్ లను ఒకే సారి డైరెక్ట్ చేయడం అంటే అతడు పెట్టి పుట్టి ఉండాలి. ఆ అదృష్టవంతుడు ఎవరవుతారో చూడాలి. అలాగని కేవలం సీనియర్లకే సాధ్యమతుందా? అంటే అలాగని చెప్పలేని పరిస్థితి. నాగా ర్జున కొత్త దర్శకుల్ని ప్రోత్సహించడంలో ముందుంటారు. ఈ మధ్య కాలంలో చిరంజీవి కూడా అలాంటి వాళ్లను బాగానే ఎంకరేజ్ చేస్తున్నారు. కథనచ్చి అతడిపై నమ్మకముంటే వెళ్లిపోతున్నారు.సీనియర్ల కంటే వీళ్లే బెటర్ అన్న ధోరణి చిరు లో కనిపిస్తుంది. కాబట్టి డైరెక్ట్ చేసే అవకాశం కేవలం సీనియ ర్లకే కాదు...కొత్త వాళ్లకు కూడా ఉంటుంది. కనీసం ఒక సినిమా అయినా చేసి ఉంటే అవకాశం ఈజీ అవుతుంది. చిరు-నాగ్ ల ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని సరైన స్క్రిప్ట్ తో అప్రోచ్ అయితే కొత్త రైటర్లకు అవ కాశం లేకపోలేదు. నేరుగా ఛాన్స్ రాకపోయినా? అతడి ఎంట్రీకి ఈ అవకాశం అన్నది దోహదం చేస్తుంది.ఇండస్ట్రీ విధానం మారిన నేపథ్యంలో రైటర్ నుంచి డైరెక్టర్ అవ్వడం పెద్ద విషయం కాదు. చిరు-నాగ్ లను కలపాలని గతంలోనే ఈవీవీ సత్యానారాయణ ఓ ప్రయత్నం చేసారు. కానీ సెట్ అవ్వ లేదు. అప్పటి నుం చి మరో డైరెక్టర్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. మరి ఇప్పుడా ఛాన్స్ ఎవరు తీసుకుంటారో చూడాలి.



# దేవదాసుకు 72 ఏళ్లు.. స్పెషల్ వీడియో విడుదల

అక్కినేని నాగేశ్వరరావు క్లాసిక్ చిత్రం 'దేవదాసు' విడుదలై నేటికి 72 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ఓ స్పెషల్ వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేసింది. అక్కినేని ప్రధాన పాత్ర పోషించిన ఈ సినిమాకు వేదాంతం రాఘవయ్య దర్శకత్వం వహించారు. ఈ సినిమాతో అక్కినేని నాగేశ్వరరావు భారతీయ సినీ పరిశ్రమలో చరిత్ర సృష్టించారు. 'జగమే మాయ.. బ్రతుకే మాయ' అంటూ సాగే పాటకు నేటి తరంలోనూ అభిమానులు ఉన్నారు. కొన్ని కథలు ఎన్ని సంవత్సరాలు గడిచినా నిత్యనూతనంగా ఉంటాయనడానికి దేవదాసు కథే నిదర్శనమని అన్నపూర్ణ స్టూడియోస్ పేర్కొంది.



# 'పోలీస్‌వారి హెచ్చరిక' టీజర్ విడుదల



అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్ధన్ నిర్మాతగా తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంలో రూపొందిన 'పోలీస్ వారి హెచ్చరిక' టీజర్‌ను సుధీర్ బాబు ఆవిష్కరించారు. ఈ చిత్రానికి గజ్వేల్ వేణు సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ పోలీస్ వారి హెచ్చరిక టీజర్ ఒక అస్త్రంలా ఆకర్షణీయంగా, అందరినీ అలరించే విధంగా ఉందని అన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ%ా% "నేను ఏ సినిమా చేసినా ఆ సినిమా తాలూకు ఏదో ఒక కార్యక్రమాన్ని సూపర్‌స్టార్ కృష్ణ చేతుల మీదుగా జరుపుకునే వాడిని. సుధీర్ బాబు ఈ టీజర్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉంది"అని పేర్కొన్నారు.

నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ సినీ పరిశ్రమలోని ప్రముఖులు టైటిల్, ఫస్ట్ లుక్, లిరికల్ సాంగ్స్, ఆడియోను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర కథానాయకుడు సన్నీ అఖిల్ పాల్గొన్నారు.